క్లుప్తంగా

విగ్రహ ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలని వినతి

మిర్యాలగూడ టౌన్: పట్టణంలోని అద్దంకి-నార్కట్‌పల్లి బైపాస్ వై జంక్షన్ వద్ద ఏకలవ్యుడి విగ్రహ ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలని ఆలిండియా ఎరుకల హక్కుల పోరాట సమితి నాయకులు కోరారు. ఈమేరకు సోమవారం మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, మున్సిపల్ కమిషనర్ మహ్మద్ యూసుఫ్‌లకు వినతి పత్రం అందజేశారు. వారిలో పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు వజ్జగిరి అంజయ్య, వెంకన్న, సుందరం, వెంకన్న, విజయ్ తదితరులు ఉన్నారు.

మంగ్తానాయక్ మృతి పార్టీకి తీరని లోటు



మంగ్తానాయక్ మృతదేహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే బాలునాయక్

కొండమల్లేపల్లి: మండలంలోని రామునిగుండ్ల తండాకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మంగ్తానాయక్ మృతి పార్టీకి తీరని లోటని ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. సోమవారం గ్రామంలో మంగ్తానాయక్ మృతదేహానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉట్కూరి వేమన్‌రెడ్డి, దేవరకొండ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, సిరాజ్‌ఖాన్, వేణుధర్‌రెడ్డి, పెద్దిశెట్టి సుధాకర్, రాణి రాజునాయక్, రమావత్ లాలునాయక్, రమావత్‌రవినాయక్, బాల్‌సింగ్, జేమ్లానాయక్ తదితరులున్నారు.

విద్యార్థులకు భోజన ప్లేట్లు పంపిణీ



ఉట్లపల్లి జెడ్పీ హెచ్ఎస్ విద్యార్థులకు ప్లేట్లు అందజేస్తున్న ఆవుల అనంతరెడ్డి

మిర్యాలగూడ: మిర్యాలగూడ మండలంలోని ఉట్లపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సోమవారం ఆవుల అనంతరెడ్డి మధ్యాహ్న భోజన ప్లేట్లను అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ పాఠశాల ప్రహరీ నిర్మాణానికి కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మంగ్యానాయక్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చిట్టిబాబునాయక్, మేడ సుచరిత పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత



ఆర్థికసాయం అందజేస్తున్న చేయూత సభ్యులు

డిండి: మండల కేంద్రానికి చెందిన మందుల అంజమ్మ అనారోగ్యంతో సోమవారం మృతి చెందింది. డిండి యువత చేయూత ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి రూ.10 వేలు ఆర్థిక సాయంగా అందజేశారు. వారిలో శ్రీనివాస్‌గౌడ్, నరేష్, దినేష్, శ్రీను, అంజి, చంద్రయ్య తదితరులున్నారు.

రైతు మహాధర్నాను విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న రవినాయక్

పెద్దవూర: నల్లగొండ జిల్లా కేంద్రంలో మంగళవారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న రైతు మహాధర్నాను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జటావత్ రవినాయక్ కోరారు. సోమవారం పెద్దవూర మండల కేంద్రంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో నాయకులు రమావత్ శ్రీకర్‌నాయక్, హరినాయక్, సీహెచ్ శంకర్, జిల్లా కొండల్, రాజశేఖర్, అశోక్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి క్రికెట్ జట్టుకు ఎంపిక



ఐశ్వర్య

పెద్దఅడిశర్లపల్లి: పెద్దఅడిశర్లపల్లి మండలంలోని పెద్దగట్టు గ్రామానికి చెందిన ముడావత్ ఐశ్వర్య రాష్ట్రస్థాయి క్రికెట్ జట్టుకు ఎంపికైంది. ఇటీవల ఖమ్మంలో నిర్వహించిన అండర్- 17 స్కూల్ స్పోర్ట్స్‌లో ప్రతిభ కనబరచడంతో రాష్ట్ర జట్టుకు ఎంపిక చేశారు. ఫిబ్రవరి 2 నుంచి హర్యానాలో జరిగే రాష్ట్ర స్థాయి టోర్నీలో ఆడనుంది.

పుర సేవలో ఉన్నత విద్యావంతులు

- మిర్యాలగూడ మున్సిపాలిటీలో 20 మంది వార్డు ఆఫీసర్ల విధుల నిర్వహణ
- వీరంతా ఉన్నత చదువులు చదివిన వారే



మిర్యాలగూడ మున్సిపాలిటీలోని వార్డు ఆఫీసర్లు

మిర్యాలగూడ టౌన్: మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలో క్షేత్ర స్థాయిలో పని చేయడానికి వార్డు ఆఫీసర్లను ప్రభుత్వం ఎంపిక చేసింది. వీరంతా ఉన్నత విద్యనభ్యసించిన వారే కావడం విశేషం. బీటెక్, అగ్రి బిజినెస్ మేనేజ్‌మెంట్, ఎమ్మెస్సీ, బీఈడీ, ఎల్ఎల్‌బీ, ఎంఏ, ఇలా ఉన్నత చదువులు చదివిన వారు వచ్చారు. 2011 జనాభా లెక్కల ప్రకారం మిర్యాలగూడ మున్సిపాలిటీలో లక్షా9 వేల 858 మంది జనాభా ఉండగా... ప్రస్తుతం లక్షా 53 వేలకు పెరిగింది. ఈ మున్సిపాలిటీలో మొత్తం 48 వార్డులున్నాయి. ఇటీవల ప్రభుత్వం వార్డు ఆఫీసర్లను నియమించిన విషయం తెలిసిందే. అందులో భాగంగానే మిర్యాలగూడ మున్సిపాలిటీకి 22 మంది వార్డు ఆఫీసర్లను నియమించింది. వీరిలో ఇతర ఉద్యోగాలు రావడంతో ఇద్దరు వెనుదిరిగారు. మిగిలిన 20 మంది వార్డు ఆఫీసర్లు విధులు నిర్వర్తిస్తున్నారు. వీరంతా ఉన్నత విద్యనభ్యసించారు. అంతేకాకుండా ఇక్కడికి వచ్చిన వార్డు ఆఫీసర్లు అందరూ నల్లగొండ జిల్లాకు చెందిన వారే.

కానిస్టేబుల్ ఉద్యోగం వదులుకున్నా



“నాకు మొదట కానిస్టేబుల్ ఉద్యోగం వచ్చింది. ఇటీవల వెలువడిన గ్రూప్- 4 ఫలితాల్లో వార్డు ఆఫీసర్‌గా ఉద్యోగం వచ్చింది. దీంతో కానిస్టేబుల్ ఉద్యోగాన్ని వదులుకుని వార్డు ఆఫీసర్ ఉద్యోగంలో చేరా. ఇటీవల గ్రూప్- 2 పరీక్షలు కూడా రాశాను. ఏ ఉద్యోగంలో ఉన్న కూడా పట్టుదలతో చదివి ఉన్నత ఉద్యోగం సాధించాలని కోరిక.

– రామాంజనేయులు, బీఈడీ, హాలియా

17 ఏళ్ల పాటు ఆర్మీలో పనిచేశా



నేను 17 ఏళ్ల పాటు ఆర్మీలో పనిచేశా. పాకిస్తాన్, చైనా బార్డర్‌లో జవాన్‌గా విధులు నిర్వహించా. రిటైర్‌మెంట్ తరువాత తిరిగి ప్రభుత్వం నిర్వహించిన గ్రూప్- 4 పరీక్షా ఫలితాల్లో వార్డు ఆఫీసర్‌గా ఉద్యోగం వచ్చింది. నాకు మిర్యాలగూడ మున్సిపాలిటీలో సేవ చేసేందుకు రావడం చాలా ఆనందంగా ఉంది.

– యాదయ్య, రిటైర్డ్ ఆర్మీ, నల్లగొండ

ప్రజాసేవ చేయాలనే తపన



నాకు ప్రజా సేవ చేయాలనే తపన ఉంటుంది. మిర్యాలగూడ మున్సిపాలిటీలో వార్డు ఆఫీసర్‌గా నియామకమైనందుకు చాలా ఆనందంగా ఉంది. వార్డు ఆఫీసర్‌గా ప్రజల వద్దకు వెళ్లి సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేస్తా.

– జానయ్య, బీటెక్, మాడుగులపల్లి

ఉపాధ్యాయుడు.. నిరంతర విద్యార్థి

- ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



టీజీయూఎస్ క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ: విద్యార్థులను నిరంతరం చైతన్య పరుస్తూ ఉపాధ్యాయులు నిరంతర విద్యార్థిలా ఉండాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం మిర్యాలగూడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.. క్యాలెండర్‌లో బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ జీవిత చరిత్ర, బంజారా గోత్రనామాలు ప్రచురించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు ధీరావత్ స్కైలాబ్‌నాయక్, టీజీయుఎస్ జిల్లా అధ్యక్షుడు కొర్ర కృష్ణకాంత్‌నాయక్, సంఘం నాయకులు బాణావత్ సైదులునాయక్, మూడ్ తిరుపతినాయక్, వెంకట్రామ్‌నాయక్, తులసీరామ్ నాయక్, శంకర్‌నాయక్, శ్రీనివాస్‌రావు, హేమానాయక్, గిరినాయక్, నాగానాయక్, వాలియా నాయక్, బాలునాయక్, కిరణ్, అరుణ, కుర్ర శ్రీను తదితరులు పాల్గొన్నారు.

గంగాధర్‌కు నివాళి

మిర్యాలగూడ: మాజీ సైనికుడు తిరునగరు గంగాధర్ వర్ధంతి సోమవారం మిర్యాలగూడలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి రాజీవ్‌చౌక్ వద్ద గల గంగాధర్ విగ్రహానికి నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ కోసం చివరి శ్వాసర వరకు పనిచేసిన వ్యక్తి గంగాధర్ అని, పట్టణాభివృద్ధికి, బడుగు, బలహీనవర్గాల ప్రజలకు అండగా నిలిచారన్నారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు కేతావత్ శంకర్‌నాయక్, మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, తిరునగరు నాగలక్ష్మి, నాయకులు స్కైలాబ్‌నాయక్, దైదా సంజీవరెడ్డి, పగిడి రామలింగయ్య, మెరుగు రోశయ్య, ఉబ్బపల్లి సోములు, వేణుగోపాల్‌రెడ్డి, గాయం ఉపేందర్‌రెడ్డి, నర్సిరెడ్డి, బాలు, బంటు శ్రీనివాస్, తమ్మడబోయిన అర్జున్, తలకొప్పుల సైదులు, మగ్దుంపాషా, ఖాదర్, సోమయ్య, పెద్ది శ్రీనివాస్‌గౌడ్, సైదులుబాబు, ఇలియాస్, మాజీద్, పిన్నబోయిన శ్రీనివాస్, రాష్ట్ర మిల్లర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు రమేష్, చిల్లంచర్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

దేవరకొండ మున్సిపాలిటీ సమగ్రాభివృద్ధికి కృషి

- ఎమ్మెల్యే బాలునాయక్



ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాలునాయక్

దేవరకొండ: దేవరకొండ మున్సిపాలిటీ సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. దేవరకొండ మున్సిపల్ కార్యవర్గం పదవీకాలం ముగిసిన నేపథ్యంలో సోమవారం కార్యాలయ ఆవరణలో నిర్వహించిన ఆత్మీయ వీడ్కోలు సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మున్సిపాలిటీలోని ఆయా వార్డుల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేసిన కౌన్సిలర్లను ఆయన అభినందించారు. పట్టణ అభివృద్ధికి సహకరించడం అభినందనీయమన్నారు. పట్టణ అభివృద్ధిలో మున్సిపల్ చైర్మన్‌తో పాటు ఆయా వార్డుల కౌన్సిలర్ల పాత్ర ఎంతో కీలకమైందని తెలిపారు. ప్రజా ప్రతినిధులు బాధ్యతల నుంచి విరమణ పొందినా పట్టణ అభివృద్ధికి నిరంతరం పాటుపడాలన్నారు. అనంతరం పట్టణ కౌన్సిలర్లను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆలంపల్లి నర్సింహ, సిరాజ్‌ఖాన్, నల్లగాసు జాన్‌యాదవ్, పున్న వెంకటేశ్వర్లు, కమిషనర్ సుదర్శన్ తదితరులున్నారు.

అలుపెరుగని నేత మంద కృష్ణ మాదిగ



మిర్యాలగూడలో మంద కృష్ణ మాదిగ ఫ్లెక్సీకి పాలాభిషేకం చేస్తున్న ఎమ్మార్పీఎస్ నేతలు

మిర్యాలగూడ టౌన్ : ఎస్సీ వర్గీకరణకు గత 30 ఏళ్లుగా అలుపెరుగని పోరాటం చేస్తున్న మహానేత మంద కృష్ణ మాదిగ అని ఎమ్మార్పీఎస్ జాతీయ కోర్ కమిటీ సభ్యుడు దైద సత్యం అన్నారు. మంద కృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సోమవారం మిర్యాలగూడలో ఎమ్మార్పీఎస్‌తో పాటు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా దైద సత్యం మాట్లాడుతూ.. మంద కృష్ణ మాదిగ బడుగు, బలహీన వర్గాల కోసం అనేక పోరాటాలు నిర్వహించారన్నారు. భారత ప్రభుత్వం ఆయనకు పద్మశ్రీ అవార్డు అందించడం హర్షణీయమన్నారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వీహెచ్‌పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అహ్మద్ ఖాన్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు వజ్జగిరి అంజయ్య, దళిత మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్, రేవూరి వీరప్రతాప్, ఆకారపు రాములు, దైద కిరణ్‌కుమార్, దైద రవికుమార్, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు శ్రీనివాస్, సురేందర్, ఉబ్బపల్లి శంకర్, దైద గోపి, రాంనాగయ్య, మహంకాళి సురేష్, ఖాజా, సైదులు, శరత్‌కుమార్, సందీప్, వెంకయ్య, ఎల్లయ్య, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతిఒక్కరి బాధ్యత



రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేయిస్తున్న ఏఎస్పీ మౌనిక

- ఏఎస్పీ మౌనిక

కొండమల్లేపల్లి: రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత అని దేవరకొండ ఏఎస్పీ మౌనిక అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా సోమవారం కొండమల్లేపల్లిలో మిషన్ త్రిబుల్‌ఆర్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ.. రోడ్డు నిబంధనలు పాటిస్తూ ప్రమాదాలబారిన పడకుండా తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడుపొద్దని, సీటు బెల్టు పెట్టుకోవాలన్నారు. అతివేగంతో వాహనాలు నడిపి ప్రమాదాల బారిన పడితే కుటుంబాలు పెద్ద దిక్కును కోల్పోతాయని పేర్కొన్నారు. అనంతరం రోడ్డు భద్రత వారోత్సవాలకు సంబంధించి ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో సీఐ ధనుంజయ, ఎస్ఐ రామ్మూర్తి, డీటీఆర్‌పీ, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి తహసీల్దార్ కార్యాలయం తనిఖీ

కొండమల్లేపల్లి: కొండమల్లేపల్లి తహసీల్దార్ కార్యాలయాన్ని దేవరకొండ ఆర్డీఓ రమణారెడ్డి సోమవారం తనిఖీ చేశారు. పలువురు రైతులు రిజిస్ట్రేషన్ కోసం తహసీల్దార్ కార్యాలయానికి రాగా.. తహసీల్దార్ రాకపోవడంతో ఆర్డీఓకు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. ఈ మేరకు స్పందించిన ఆర్డీఓ కార్యాలయానికి చేరుకున్నారు. తహసీల్దార్ లేకపోవడంతో ఫోన్ ద్వారా మాట్లాడి విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

విద్యార్థులకు యూనిఫాం, టై, బెల్టుల అందజేత

పెద్దవూర: మండలంలోని పర్వేదుల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మాజీ సర్పంచ్ దండ మనోహర్‌రెడ్డి సోమవారం తన సొంత ఖర్చులతో 50మందికి రూ.25వేల విలువైన స్కూల్ యూనిఫాంలు, టై, బెల్టులు, ఐడీ కార్డులు అందజేశారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు దండ వీరారెడ్డి, వెంకటయ్య, రంగారెడ్డి, మహిపాల్‌రెడ్డి, రామకృష్ణ, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



టై, బెల్టులు అందజేస్తున్న దండ మనోహర్‌రెడ్డి

దండోరా సాంస్కృతిక కళా ప్రదర్శనను జయప్రదం చేయాలి

నల్లగొండ టౌన్: హైదరాబాద్‌లో ఫిబ్రవరి 7న నిర్వహించనున్న వేల గొంతుకలు- లక్ష డప్పుల మాదిగల మండే గుండె చప్పుడు దండోరా సాంస్కృతిక మహా కళా ప్రదర్శనను జయప్రదం చేయాలని ఎంఎస్‌పీ ఉమ్మడి నల్లగొండ జిల్లా కోఆర్డినేటర్ కందుకూరి సోమయ్య, ఎమ్మార్పీఎస్ కోఆర్డినేటర్ బోడ సునిల్ పిలుపునిచ్చారు. సోమవారం నల్లగొండలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. ఈ నెల 31న సూర్యాపేటలో జరిగే సన్నాహక సమావేశానికి మంద కృష్ణమాదిగ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని తెలిపారు. బకరం శ్రీనివాస్‌మాదిగ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఇరిగి శ్రీశైలం, యాతాకుల రాజన్న, చింత వినయ్‌బాబు ఆడెపు నాగార్జున ఎర్ర వీరస్వామి, మచ్చ ఎడుకొండల్, కొమిరె స్వామి, పాల్వాయి బాలయ్య, కందుకూరు శ్రీను, కురపాటి కమలమ్మ, తరి ఏడుకొండల్, మాసారా వెంకన్న, చంద్రనాగరాజు, రమేష్, ఏసు, తిరిగి చరణ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి



సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్‌కు వినతిపత్రం అందజేస్తున్న పీఆర్‌టీయూ నాయకులు



హాలియాలో ఇన్‌చార్జ్ తహసీల్దార్ రఘుకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు



డిప్యూటీ తహసీల్దార్ నాగమణికి వినతిపత్రం అందజేస్తున్న పీఆర్‌టీయూ నాయకులు

మిర్యాలగూడ టౌన్: సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరుతూ పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో సోమవారం మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్‌కు వినతిపత్రం అందజేశారు. వారిలో మునగాల రామిరెడ్డి, కందుల వెంకట్‌రెడ్డి, అనుముల సైదిరెడ్డి, గుర్రం రమేష్, హబీబా, కళమ్మ, జయంతి, పార్వతి, ఫిరోజ్, సంధ్య, అలీ, రమేష్, జ్యోతి, సౌమ్య తదితరులున్నారు.

హాలియా: సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని పీఆర్‌టీయూ మండల ప్రధాన కార్యదర్శి చెన్ను వెంకట్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఏకీకృత పెన్షన్ స్కీంకు వ్యతిరేకంగా మధ్యాహ్న భోజన విరామ సమయంలో పీఆర్‌టీయూ టీఎస్ సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఇన్‌చార్జ్ తహసీల్దార్ రఘుకి వినతి పత్రం అందజేశారు. వారిలో పీఆర్‌టీయూ జిల్లా కార్యదర్శి లోక్యనాథ్, విజయపాల్‌రెడ్డి, మండల సెక్రటరీ హమ్మద్, సైదులు, ఇన్‌చార్జ్ హెచ్ఎం అంజయ్య, సైదిరెడ్డి, ముజహిద్, వెంకన్న తదితరులున్నారు.

తిరుమలగిరి(నాగార్జునసాగర్): సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరుతూ పీఆర్‌టీయూ నాయకులు సోమవారం డిప్యూటీ తహసీల్దార్ నాగమణికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ.. సీపీఎస్ విధానంతో ఉద్యోగుల జీవితాలకు భద్రత లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రాజస్థాన్, చత్తీస్‌ఘడ్, జార్ఖండ్, హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రాల్లో అమలు చేస్తున్న పాత పెన్షన్ విధానాన్ని తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు కొంగరి సత్యనారాయణ, పీఆర్‌టీయూ మండల అధ్యక్ష, కార్యదర్శులు పరశురాం, కూన్‌రెడ్డి సైదిరెడ్డి, లచ్చిరాం, భాస్కర్‌రెడ్డి, తిరుమల్‌రెడ్డి, ఫరీద్, కుమారస్వామి, ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతి

కొండమల్లేపల్లి: పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరుతూ పీఆర్టీయూ టీఎస్ ఆధ్వర్యంలో సోమవారం కొండమల్లేపల్లి తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. వారిలో పీఆర్టీయూ టీఎస్ రాష్ట్ర బాధ్యుడు నాను, నాయకులు అశోక్‌కుమార్, యాదయ్య, ప్రవీణ్‌కుమార్, శ్రీదేవి, వెంకట్‌రెడ్డి, రవికుమార్, విమల, బాలాజీ, అంజయ్య, శివప్రసాద్‌రెడ్డి తదితరులున్నారు.

ఆటోమోటార్స్ ట్రేడ్ యూనియన్ జనరల్ సెక్రటరీగా వాజీద్



వాజీద్‌కు నియామకపత్రం అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మిర్యాలగూడ: బీఆర్‌టీయూ అనుబంధ సంస్థ అయిన తెలంగాణ రాష్ట్ర ఆటో మోటార్స్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర జనరల్ సెక్రటరీగా ఎండీ వాజీద్ ఎన్నికయ్యారు. సోమవారం మిర్యాలగూడ పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు చేతుల మీదుగా వాజీద్ నియామకపత్రం అందుకున్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, నాయకులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ధనావత్ చిట్టిబాబునాయక బైరం సంపత్, యడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఫ్లోర్ లీడర్ ఇలియాస్‌ఖాన్, శివ, అంజయ్య, అయిల వెంకన్న, ఖాజా, వినోద్, మొండికత్తి లింగయ్య పాల్గొన్నారు.

ఎన్ఎస్‌పీ వర్క్‌చార్జ్‌డ్ అధ్యక్ష కార్యదర్శుల ఎన్నిక

నాగార్జునసాగర్: ఎన్ఎస్‌పీ వర్క్‌చార్జ్‌డ్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులుగా ఎం.రాజా, శంకరయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం పైలాన్‌కాలనీలో నిర్వహించిన ఉద్యోగుల సంఘం కార్యవర్గ సమావేశంలో వీరిని ఎన్నుకున్నారు. సమావేశంలో ప్రసాదరావు, నర్సింహారావు, జి.రవి, చంద్రకళ, నూర్జహాన్, కృష్ణకుమారి, హజ్రత్, సత్యనారాయణ పాల్గొన్నారు.

పేర్లు నమోదు చేసుకోవాలి

డిండి: మిషన్ పరివర్తన్- యువతేజ కార్యక్రమంలో భాగంగా జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ వారి ఆధ్వర్యంలో నిర్వహించే కబడ్డీ పోటీలకు వచ్చే నెల 2లోపు ఆసక్తి గల యువకులు స్థానిక పోలీస్ స్టేషన్‌లో తమ టీం సభ్యుల పేర్లను నమోదు చేసుకోవాలని ఎస్ఐ రాజు సోమవారం తెలిపారు. వచ్చే నెల 3 వ తేదీ నుంచి మండల, డివిజన్, జిల్లా స్థాయిలో పోటీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. విజేతలకు ట్రోఫీతోపాటు, నగదు అందజేస్తామని తెలిపారు.

విద్యుదాఘాతంతో ఎద్దు మృతి

తిరుమలగిరి(నాగార్జునసాగర్): మండలంలోని యల్లాపురంతండా పరిధి చెక్కోలంతండాలో సోమవారం విద్యుదాఘాతంతో ఎద్దు మృతి చెందింది. బాధిత రైతు కుర్ర గణేష్ తెలిపిన వివరాల ప్రకారం .. తన రెండు ఎద్దులను వ్యవసాయ పొలానికి తోలుకెళ్లాడు. అవి మేత మేస్తుండగా.. ఒక ఎద్దు వ్యవసాయ పొలం వద్ద గల బావికి ఆనుకొని ఉన్న విద్యుత్ వైరుపై కాలుపెట్టడంతో విద్యుదాఘాతానికి గురై బావిలో పడిపోయి మృతి చెందింది. దీని విలువ సుమారు రూ.లక్షా 50వేలు ఉంటుందని, ప్రభుత్వం ఆదుకోవాలని కోరాడు.

ఆస్తి పన్ను వసూలు లక్ష్యాన్ని పూర్తిచేయాలి

- సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్



మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్

మిర్యాలగూడ టౌన్: మున్సిపాలిటీలో ఆస్తి పన్ను వసూలు లక్ష్యాన్ని పూర్తి చేయాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ అన్నారు. సోమవారం మిర్యాలగూడ మున్సిపాలిటీ కార్యాలయ సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బందితో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. మున్సిపాలిటీలో ఏమైనా సమస్యలు ఉంటే వాటి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. మున్సిపల్ పాలక మండలి ముగిసినందున ప్రత్యేక కార్యచరణతో ముందుకు వెళ్లాలన్నారు. మిర్యాలగూడ మున్సిపాలిటీ నక్ష సర్వేలో భాగంగా పైలట్ ప్రాజెక్టుగా ఎంపికైందని, ఈ సర్వేను ప్రారంభించాలన్నారు. ఎల్ఆర్ఎస్ వంటివి పెండింగ్ లేకుండా చూడాలని తెలిపారు. అదే విధంగా నూతనంగా నిర్మాణాలు చేపడితే తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలన్నారు. నీటి సమస్య రాకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. ఆస్తి పన్ను విషయంలో ఏమైనా మొండి బకాయిలు ఉంటే ముందుకు వారికి నోటీసులు జారీ చేయాలన్నారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ మహ్మద్ యూసుఫ్, మున్సిపల్ డీఈ వెంకన్న, శానిటరీ ఇన్‌స్పెక్టర్ వెంకటరమణ, ఆర్ఓ జ్ఞానేశ్వరీ తదితరులున్నారు.

అవార్డు గ్రహీతలకు సన్మానం



దామరచర్ల తహసీల్దార్ జవహర్‌లాల్‌ను సన్మానిస్తున్న గిరిజన సంఘం నాయకులు

మిర్యాలగూడ: ఉత్తమ సేవలకుగాను అవార్డు అందుకున్న దామరచర్ల తహసీల్దార్ బానోతు జవహర్ లాల్‌నాయక్‌తోపాటు ఆర్ఐ సతీష్‌ను సోమవారం తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు ధీరావత్ శ్రీనునాయక్ సన్మానించారు. కార్యక్రమంలో లావూరి రవి, ధీరావత్ మున్నానాయక్, జగన్, రమేష్‌నాయక్, దాయిద్ తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు సన్మానం

మిర్యాలగూడ టౌన్: ఉత్తమ తహసీల్దార్‌గా అవార్డు అందుకున్న మిర్యాలగూడ తహసీల్దార్ హరిబాబును సోమవారం స్థానిక చాంబర్స్‌లో సమాచార హక్కు వికాస సమితి ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఎండీ ఖలీమ్, మండల ప్రధాన కార్యదర్శి ఎండీ సల్మాన్ తదితరులున్నారు.

గజలాపురం ఉపాధ్యాయుడికి సన్మానం

వేములపల్లి(మాడ్గులపల్లి): ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు అందుకున్న మండలంలోని గజలాపురం ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్‌రెడ్డిని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పోలగాని సైదులు ఆధ్వర్యంలో సోమవారం సన్మానించారు. అదేవిధంగా పాఠశాల ఉపాధ్యాయులను, అంగన్‌వాడీ టీచర్ దూదిమెట్ల జానకమ్మను సత్కరించారు. కార్యక్రమంలో ఉగ్గిడి సత్యనారాయణ, గొట్టిముక్కుల నాగాచారి, జక్క నాగరాజు, నాగయ్య, అయితగాని రామ్మూర్తి, బారీ కొండయ్య, సింగం కార్తీక్, కుక్కమూడు జానయ్య తదితరులు పాల్గొన్నారు.



మిర్యాలగూడ తహసీల్దార్ హరిబాబును సన్మానిస్తున్న వికాస సమితి నాయకులు



ఉపాధ్యాయుడు శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న డీఈఓ

నల్లగొండ : ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం నల్లగొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్లను సోమవారం డీఈఓ బొల్లారం భిక్షపతి కార్యాలయంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కొంపెల్లి భిక్షపతి, జిల్లా అధ్యక్షుడు మేడె రామకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఉదావత్ లచ్చిరాం, జిల్లా కోశాధికారి ఈసం రాంబాబు, ఎడ్ల భిక్షం పాల్గొన్నారు.

లచ్చిరాంను అభినందించిన డీఈఓ

మర్రిగూడ మండలం దామెర భీమనపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఉదావత్ లచ్చిరాం ఇటీవల నేషనల్ జ్యూరీకి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా లచ్చిరాంను డీఈఓ అభినందించారు. అనంతరం నేషనల్ బుక్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా తనకు బహూకరించిన పుస్తకాల్లో ఒకటి డీఈఓకు లచ్చిరాం అందజేశారు.